GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
T MEDIA
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 362 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 11.07.2025 | పేజీలు : 3

## 42% రిజర్వేషన్ల తర్వాతే...
# స్థానిక ఎన్నికలు

- మేడిగడ్డ బ్యారేజీపై లోతైన చర్చ
- విద్యారంగంలో నూతన సంస్కరణలు





**టీ మీడియా, జులై 10, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 'ఇప్పటి వరకు క్యాబినెట్ ఆమోదించిన అంశాల అమలుపై సమీక్ష చేశాం. దేశానికే ఆదర్శంగా కులగణన చేశాం. బీసీలకు రాజకీయంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని గతంలో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించాం. త్వరలోనే ఆర్డినెన్స్ ద్వారా చట్టాన్ని సవరిస్తాం అని తెలిపారు. సుమారు 4 గంటలపాటు కేబినెట్ భేటీ కొనసాగింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. మంత్రివర్గ? భేటీ ముగిసిన తర్వాత సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్?, జూపల్లి కృష్ణారావుతో కలిసి పొంగులేటి మంత్రివర్గ నిర్ణయాలను మీడియాకు తెలిపారు. కేబినెట్‌లో కీలక అంశాలను ఆమోదించామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ప్రతిష్ఠాత్మకమైన 2 విద్యా సంస్థలను వర్సిటీలుగా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అమిటీ విద్యాసంస్థకు వర్సిటీ హోదా ఇచ్చేందుకు నిర్ణయించామని తెలిపారు. అమిటీ, సెంటిమేరీ రీహాబిలిటేషన్ విద్యాసంస్థలో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కల్పిస్తామన్నారు. గోశాలల నిర్వహణకు పాలసీ తీసుకొచ్చేందుకు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు.

### మేడిగడ్డ బ్యారేజీపై లోతైన చర్చ

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులకు సంబంధించి జాతీయ జలసంరక్షణ సంస్థవిజిలెన్స్ నివేదికలపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. ఈ నివేదికలు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తి చూపిన నేపథ్యంలో, ప్రాజెక్టు భద్రత, నిర్వహణపై లోతుగా సమీక్షించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఈ బ్యారేజీలను నిర్మించిందని, క్యాబినెట్ ఆమోదం లేకుండానే నిర్మాణం జరిగిందని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అంశంపై మరింత పారదర్శకత కోసం అప్పటి క్యాబినెట్ సమావేశాల మినిట్స్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు.సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, గోశాలల నిర్మాణం, మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు వంటి పలు ఇతర అంశాలపై కూడా చర్చించారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తిచేశామని మంత్రులు వెల్లడించారు. రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనగా, బీసీల జనాభా 46.25 శాతంగా నమోదైనట్లు గత నివేదికలు సూచిస్తున్నాయి. ఈ సమగ్ర కులగణన నివేదిక భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కీలకమవుతుందని భావిస్తున్నారు.

### పరిపాలన, పథకాల అమలులో పారదర్శకత

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 19 క్యాబినెట్ సమావేశాలు నిర్వహించిందని, ఈ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి, 321 అంశాలకు ఆమోదం తెలిపినట్లు మంత్రులు వివరించారు. క్యాబినెట్‌తీసుకున్న నిర్ణయాల్లో 96 శాతం ఇప్పటికే అమలు చేశామని పేర్కొన్నారు, ఇది ప్రభుత్వ పనితీరులో పారద ర్శకత, వేగానికి నిదర్శనంగా అభివర్ణించారు. ఇకపై ప్రతి రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్సమావేశాలు నిర్వహిం చాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తదుపరి సమావేశం ఈ నెల 25న జరగనుందని వెల్లడించారు.

### విద్యారంగంలో నూతన సంస్కరణలు

విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో రెండు విద్యా సంస్థలైన అమిటీ, సెంచరీ రిహాబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్‌లను విశ్వవిద్యాలయాలుగా మార్చే బిల్లుకు ఆమోదం తెలిపింది.

## అసమర్థ పాలన వల్లే...
# వంతెన, విమాన ప్రమాదాలు

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు



**టీ మీడియా, జులై 10, ఢిల్లీ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నేతలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బీజేపీ నాయకత్వ సంక్షోభం, అసమర్థ పాలన కారణంగా అన్ని విభాగాల్లోనూ అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. అందుకే గుజరాత్‌లో వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి విషాద ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు బీజేపీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో పోస్ట్ చేశారు.దేశంలో ప్రమాదాలు సర్వసాధారణం అయ్యాయి. కొన్ని సార్లు రైలు ప్రమాదాలు. మరికొన్ని సార్లు వంతెనలు ప్రారంభించిన కొద్దిరోజులకే పగుళ్లు ఏర్పడటం. అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రజల ఇంకా కోలుకోకముందే వంతెన ప్రమాదం జరిగింది. ఆ వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. నివేదికల ప్రకారం మూడేళ్ల క్రితమే వంతెన ప్రమాదకరంగా ఉన్నట్లు హెచ్చరికలు వచ్చాయి. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2021 నుంచి గుజరాత్‌లో ఇది ఏడో వంతెన ప్రమాదం' అని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రసంగాలు, ప్రకటనలతో బిజీగా ఉన్న బీజేపీ నాయకత్వం, ప్రజల బాధలను పట్టించుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు. 'పరిపాలన పేరుతో విస్మరణకు హద్దులు దాటాయి. ఇదంతా నాయకత్వం సంక్షోభం, విపరీతంగా పెరిగిపోయిన అవినీతి, అసమర్థత ఫలితమే. దేశ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తగిన విధంగా బదులు ఇస్తారని ఆశిస్తున్నాం' అని ఖర్గే ఎక్స్?లో పేర్కొన్నారు.

### 15కు చేరిన మృతుల సంఖ్య

గుజరాత్ వడోదరలో వంతెనకూలి వాహనాలు నదిలో పడ్డ ఘటనలో మరో నలుగురి మృతదేహాలు లభ్యమవగా మృతుల సంఖ్య 15కు చేరింది. మరో నలుగురి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. వారికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు ఎన్‌డీఆర్ఎఫ్ తెలిపింది. నదిలో మరో రెండు వాహనాల్ని గుర్తించినట్లు పేర్కొంది. మహిసాగర్ నదిపై సౌరాష్ట్ర, సెంట్రల్ గుజరాత్‌ను కలిపే 40 ఏళ్ల నాటి వంతెన బుధవారం కూలింది. ఒక్కసారిగా దానిపై ప్రయాణిస్తున్న వాహనాలు నదిలో పడిపోయాయి. కొందరు గాయాలతో బయటపడ్డారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు క్షతగాత్రులకు చెరో రూ. 50వేల ఆర్థిక సాయం ప్రకటించాయి.



# ఉపాధ్యాయుడిగా సీఎం చంద్రబాబు

- పిల్లలకు పాఠాలు బోధన
- పేరెంట్స్, టీచర్ల మెగా సమావేశం

మిగతా 3లో..

## కేసీఆర్‌కు
# వైద్య పరీక్షలు పూర్తి

### నందినగర్ నివాసానికి



**టీ మీడియా, జులై 10, హైదరాబాద్ బ్యూరో:** వైద్యుల సూచన మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. దీంతో ఆసుపత్రి వద్దకు బీఆర్ఎస్ నేతలు, పార్టీ కార్యకర్తలు చేరుకున్నారు. కేసీఆర్‌కు వైద్య పరీక్షలు పూర్తి అయ్యాయి. అనంతరం ఆయన నందినగర్ నివాసానికి వెళ్లారు.ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరగా అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న ఆయన డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆతర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు సూచించారు. ఈ క్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు.

### అసలేం జరిగింది

షుగర్, సోడియం హెచ్చుతగ్గులతో యశోద ఆసుపత్రిలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేరిన విషయం తెలిసిందే. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న కేసీఆర్‌ను ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు పరామర్శించారు. ఈ క్రమంలో వారితో ఆసుపత్రిలో ఇష్టాగోష్ఠిగా గులాబీ అధినేత మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. రైతులకు యూరియా, ఎరువుల లభ్యతతో పాటు వ్యవసాయం, సాగునీరు, ప్రజాసమస్యలపై చర్చించారు. అందుకు సంబంధించిన నేతల నుంచి కేసీఆర్ వివరాలు సేకరించినట్లు పార్టీ నేతలు వెల్లడించారు.జులై 3వ తేదీ సాయంత్రం స్వల్ప అస్వస్థతకు గురై మాజీ సీఎం కేసీఆర్ యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో ఆసుపత్రికి వచ్చారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచనతో ఆయన ఆసుపత్రిలో చేరారు. వైద్యుల బృందం ఆయనకు చికిత్స చేశారు. చికిత్స అనంతరం కోలుకున్న కేసీఆర్, ఆ తర్వాత ఆసుపత్రిలోనే విశ్రాంతి తీసుకున్నారు. అక్కడే బీఆర్ఎస్ నేతలతో ఇష్ఠాగోష్టిని నిర్వహించారు. ఆ తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. కేసీఆర్ ఆరోగ్యంపై సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు.అప్పుడు మాజీ సీఎం కేసీఆర్?అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అస్వస్థతతో యశోద ఆసుపత్రిలో చేరారన్న వార్త తెలిసిన వెంటనే ఆసుపత్రి వైద్యులు, అధికారులతో సీఎం మాట్లాడారు. కేసీఆర్‌కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రార్థించారు.కేసీఆర్ ఆరోగ్యంపై కేటీఆర్ ప్రకటన : అంతకుముందు కేసీఆర్‌కు ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై ప్రకటన విడుదల చేశారు. నీరసంతో బాధపడుతూ కేసీఆర్ ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ప్రాథమిక పరీక్షల్లో రక్తంలో షుగర్ స్థాయిలు అధికంగా, సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు తేలిందని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. షుగర్, సోడియం సాధారణ స్థాయికి వచ్చే వరకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందారని చెప్పారు.

# చెట్టు లేకున్నా కల్లు తీస్తారు

- నురగ చూపించి ఫ్రెష్ అంటూ ప్రాణాలు తోడేస్తారు
- రసాయనాలు, నిషేధిత పదార్థాలతో తయారీ



**టి మీడియా, జులై 10, హైదరాబాద్ బ్యూరో:** కల్తీ కల్లు మాటున కొందరు గరళం అమ్మేస్తున్నారు. స్వచ్ఛమైన కల్లుకు బదులు రసాయనాలు, నిషేధిత మత్తు పదార్థాలు కలిపి అడ్డగోలుగా విక్రయిస్తున్నారు. ఈ నయా కాలకూట విషానికి బానిసలుగా మారుతున్న కొందరు అనారోగ్యం పాలవుతున్నారు. ఇటీవల కూకట్?పల్లిలో కల్తీ కల్లు తాగి ఐదుగురు మృత్యువాతపడ్డారు. మరో 31 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఆబ్కారీ శాఖ బాధ్యుల మీద కేసులు నమోదు చేసి, ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. కానీ ఈ చ ర్య ల న్నీ నా మ మా త్ర మే న నే విమర్శలున్నాయి.

### కరవైన నిఘా

ఈ కల్తీ కల్లు తాగిన వారు డీహైడ్రేట్?కు గురై, పరిసరాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నా ఆబ్కారీ శాఖ ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. కల్లు దుకాణాలను తనిఖీ చేయడం లేదు. ఆ కల్లును పరీక్షించాలి. ఇదెక్కడా జరగడం లేదు. శివారు ప్రాంతాల్లోని కల్లు దుకాణాల్లో ఈ తరహా పరిస్థితులు ఎక్కువగా అవుతున్నాయి. కొందరు సిబ్బంది ఆమ్యామ్యాలు పుచ్చుకుని, మిన్నకుండిపోతున్నట్లు ఆరోపణలున్నాయి. రాజకీయంగా ఒత్తిడి ఉండటం, స్థానిక నేతలు, మరి కొందరు ప్రజాప్రతినిధులు వీటి వెనుక ఉండి నడిపించడంతో తనిఖీలు పూర్తిగా తగ్గిపోతున్నాయి.

### చెట్టు లేకున్నా కల్లు

చెట్ల నుంచి సేకరించిన కల్లు మాత్రమే దుకాణాల్లో విక్రయించాలి. నగరంలో ఈత, తాటి చెట్లు లేవు. జిల్లాల నుంచి రోజూ కల్లు తీసుకొచ్చి విక్రయించే పరిస్థితి అసలే లేదు. అయినా హైదరాబాద్? నగరంలో అడ్డగోలుగా కల్లు విక్రయాలు జరుగుతున్నాయి. దీని వెనక పెద్ద మాఫియానే ఉంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రోజూ వారీగా విక్రయించగా మిగిలిన కల్లును డ్రమ్ముల్లో నిల్వ చేస్తారు. ఆ కల్లు వంద లీటర్లలోకి చేరిన తర్వాత నగరం నుంచి వాహనాల్లో వెళ్లి ఇక్కడకు తీసుకొస్తారు. ఆ తర్వాతే అసలు కల్తీ ప్రారంభమవుతుంది.వారాల తరబడి నిల్వ చేసిన కల్లులో ఆల్ఫ్రాజోలం, సోడియం బై కార్బోనైట్, డైజోఫాం, క్లోరల్ హైడ్రేట్ లాంటి ప్రమాదకర నిషేదిత మత్తు పదార్థాలు, రసాయనాల మిశ్రమాలను కలుపుతున్నారు. ఇవన్నీ ప్రాణాంతకమైనవని తెలిసినా, మత్తు కోసం కలుపుతుంటారు. ఇలా మత్తు పదార్థం కలిపినవి తీసుకుంటే దీర్ఘకాలంలో శరీరంలోని ప్రతి అవయవానికి హాని చేస్తాయి.గ్రామీణ ప్రాంతాల్లో సాధారణంగా 100 లీటర్లు కల్లు సేకరిస్తే, ఇక్కడికి తీసుకొచ్చాక వేర్వేరు మిశ్రమాలతో 1000 లీటర్ల వరకూ పెంచి అమ్మేస్తున్నారు. మత్తు పదార్థాల విక్రయాలపై టీజీ న్యాబ్?, ఆబ్కారీ శాఖ దీనిపై దృష్టిసారించింది. ఆల్ప్రాజోలం రవాణా కొంతమేర తగ్గింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుంచి కొన్ని ముఠాలు అల్ప్రాజోలం రవాణా చేస్తున్నారు. నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో తాటి వనాలు లేకున్నా, కల్లు దుకాణాలకు అనుమతి ఇవ్వడంపై గతంలో హైకోర్టు తప్పుపట్టింది.

### అడ్డగోలు నేరాలు


ఈ కల్తీ మత్తులో నేరాలూ అంతే స్థాయిలో పెరుగుతున్నాయి. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని కల్లు తాగించి ఆభరణాల దోపిడీ, అత్యాచారం, హత్యలకు పాల్పడుతున్నారు. మంగళవారం శంషాబాద్?లోని ఓ కల్లు దుకాణానికి ఓ మహిళ బిడ్డతో వచ్చింది. ఇది గమనించిన మరో మహిళ మాటల్లో పెట్టి బిడ్డను కిడ్నాప్ చేసింది. ఇది మచ్చుకు ఓ ఘటన మాత్రమే.

### బాధితుల్లో దెబ్బతిన్న కిడ్నీలు

కల్తీ కల్లు పేదల ప్రాణాలు తీస్తుంది. ఇప్పటికే 5 మంది మృతి చెందగా, పలువురికి నిమ్స్?లో చికిత్స అందిస్తున్నారు. వీరి ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్? బుధవారం సాయంత్రం హెల్త్? బులెటిన్? విడుదల చేసింది. బాధితుల్లోనూ సీరం క్రియాటినైన్? భారీగా పెరగడంతో వారి కిడ్నీల పనితీరుపై ప్రభావం పడింది. ఇప్పటివరకు చాలా మందిలో సీరం క్రియాటినైన్? స్థాయిలు 4-8 వరకు పెరగగా, మోనప్ప (65) అనే బాధితుడిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స చేస్తున్నారు. జి.దేవదాస్ (69), కృష్ణయ్య (51) ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఐసీయూలో ఉంచారు. కొంతమందికి డయాలసిస్ అవసరమవుతుందని వైద్యులు పేర్కొన్నారు.

### నెఫ్రోటాక్సిక్స్ కలిశాయా?

ఈ కల్లులో మత్తు కోసం డైజోఫాం, క్లోరోహైడ్రేట్, నురగ కోసం అమ్మోనియం, తీపి కోసం శాక్రిన్? లాంటివి కలుపుతుంటారు. అలాగే నెఫ్రోటాక్సిక్స్ కలవటం వల్లే ఐదుగురు చనిపోవడంతో పాటు ఎక్కువ మంది తీవ్ర అస్వస్థతకు గురైనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శరీరంలో కండరాలపై శ్రమ పడినప్పుడు క్రియాటినైన్? అనే రసాయనం ఉత్పత్తి అవుతుంది. దీనిని కిడ్నీలు ఫిల్టర్? చేసి బయటకు పంపిస్తాయి.మూత్ర పిండాలే దెబ్బతింటే ఈ వ్యర్థ పదార్థం రక్తంలో పెరిగి గుండె, మెదడు ఇలా అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో వెంటనే డయాలసిస్? చేయకపోతే మరణించే ప్రమాదం ఉంటుంది. ఇకపై ఇలా జరగకుండా ఉండాలని బాధితుల అందరినీ ప్రత్యేక పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నామని నిమ్స్? జనరల్ మెడిసన్? విభాగాధిపతి డాక్టర్? ఎం.వి.ఎ.సుబ్బలక్ష్మి వెల్లడించారు.




# ఆ పోస్టు మాకు వద్దే వద్దు

21 జిల్లాలకు ఇప్పటికీ లేని శాశ్వత డీఈవోలు

మిగతా 3లో..

### కొత్త రేషన్ కార్డుల పంపిణీకి
# రంగం సిద్ధం

2లో..

# హెచ్‌సీఏ ఎన్నికలో నకిలీ పత్రాలు

- జగన్మోహన్‌రావుకు, నలుగురికిరిమాండ్


**టీ మీడియా, జులై 10, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు సంబంధించిన అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో సహా మరో నలుగురు నిందితులకు మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అంతకుముందు జగన్మోహన్‌రావు అరెస్టుకు సంబంధించి సీఐడీ కీలక వివరాలు వెల్లడించింది. హెచ్?సీఏలో అక్రమాలు, నిధుల దుర్వినియోగం సహా ఫోర్జరీ సంతకంపై ఆయనను అరెస్టు చేసినట్లు తెలిపింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్‌తో కలిసి గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కృష్ణయాదవ్ సంతకాన్ని జగన్మోహన్‌రావు ఫోర్జరీ చేసినట్లు సీఐడీ గుర్తించింది. గురువారెడ్డి ఫిర్యాదు మేరకు మరో కేసు : ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్‌రావుకు కవిత అందించగా ఆ నకిలీ పత్రాలతోనే హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు ఎన్నికైనట్టు సీఐడీ విచారణలో తేలింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసు అధికారులు అసలు కారకులపై చర్యలు తీసుకున్నారు. మరోవైపు హెచ్?సీఏలో అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై టీసీఏ అధ్యక్షుడు గురువారెడ్డి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేసిన సీఐడీ దర్యాప్తు చేపట్టింది. జగన్మోహన్‌రావు, కోశాధికారి శ్రీనివాస్‌రావు, సీఈవో సునీల్, శ్రీచక్ర క్రికెట్ అసోసియేషన్



అధ్యక్షురాలు కవిత ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్‌పై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్టు సీఐడీ అదనపు డీజీ చారుసిన్హా ఓ ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై గతంలో ఎస్ఆర్‌హెచ్ పలుమార్లు సంచలన ఆరోపణలు చేసింది. ఆ దరిమిలా తెలంగాణ రాష్ట్ర సర్కారు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు తీవ్రమైన ఒత్తిడి తెచ్చినట్లు విజిలెన్స్ విచారణలో అధికారులు నిర్ధరించారు. ఆ రిపోర్టు ఆధారంగా నేర పరిశోధన విభాగం కేసు నమోదు చేసింది. గతంలో క్రికెట్? మ్యాచ్?లు జరుగే క్రమంలో ఉప్పల్ స్టేడియంలో కాంప్లిమెంటరీ టికెట్లపై హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ మధ్య వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. ఇంతకుముందులా అన్ని కేటగిరిల్లో పాసులు కేటాయించాలని హెచ్‌సీఏ సన్?రైజర్స్? ఫ్రాంచైజీని కోరింది. ఎస్ఆర్‌హెచ్ సీఈవో షణ్ముగంతో ఫోన్‌లో మాట్లాడిన హెచ్?సీఏ ప్రతినిధులు తమ నిర్ణయాలను తెలిపారు. హెచ్‌సీఏకు కేటాయించే టికెట్లు యథావిధిగా కొనసాగించేటట్లు చూస్తామని అప్పుడే షణ్ముగం తెలిపారు.

### ఉప్పల్ స్టేడియానికి విజిలెన్స్

ఇండియన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్? మ్యాచ్‌ల ఉచిత పాస్‌ల విషయంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య నెలకొన్న వివాదం పెనం నుంచి పోయ్యిలో పడ్డట్టు అయ్యింది. ఏకంగా ప్రభుత్వం దగ్గరకు వెళ్లడంతో సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ దర్యాప్తును కొనసాగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు గతంలో ఉప్పల్ స్టేడియానికి చేరుకుని పలుమార్లు సోదాలు జరిపారు. ఒప్పందం ప్రకారం ఐపీఎల్ టికెట్లు కేటాయించినా ఇంకా అదనపు కాంప్లిమెంటరీగా ఇవ్వాలని హెచ్?సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు కావాలని బెదరింపులకు దిగారని పలు ఆరోపణలు పెద్ద ఎత్తున వచ్చాయి. టికెట్లు ఇవ్వనందుకు స్టేడియంలోని సన్?రైజర్స్? హైదరాబాద్?కు ఇవ్వాల్సిన ఎఫ్-3 బాక్సుకు తాళం వేసుకున్నారని ఇటీవల ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏ ట్రెజరర్?కు మెయిల్ పంపంది. ఇది తీవ్ర చర్చనీయాశం అయ్యి పలుమార్లు వివాదాలకు కారణమైంది.



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు

**టీ మీడియా జులై 10 దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు తాజా మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ, మాజీ మండల కో ఆప్షన్, పలువురు ఉప సర్పంచ్ లు, వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు. మూసాపేట్ మండలం అచ్చయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయిని చంద్రశేఖర్, దాసర్ పల్లి మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, స్ఫూర్తి తండా మాజీ సర్పంచ్ లలిత నరేష్ నాయక్ , స్ఫూర్తి ఎంపీటీసీ కాంద్య నాయక్ , మండల కో ఆప్షన్ జామీర్ , మూసాపేట్ మాజీ ఉప సర్పంచ్ ఖలీమ్ మరియు మూసాపేట్ మండలం పలు గ్రామాలకు చెందిన వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నేడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కుసుమ కుమార్, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మరియు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న చిల్లర రాజకీయాలు నచ్చక మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు, ఈ సందర్భంగా మూసాపేట్ మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కి, ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు.

## పాఠశాలలో గురు పూజోత్సవ వేడుకలు

**టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో :**




గురు పూజోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలో పాఠశాల విద్యార్థులు పాఠశాల చైర్మన్ కి, ప్రిన్సిపల్ కి, గురువులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ టి .విశ్వేశ్వర్ , ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ గురువు అనేవారు అజ్ఞానమనే చీకటిని తొలగించి, విజ్ఞానమనే అనే వెలుగును ప్రసాదించడమే గురువు బాధ్యత. అట్టి గురువులు మీకు ఉండటం మీరు అదృష్టంగా భావించాలి అని తెలియజేస్తూ మన పాఠశాలలో ఈ అకాడమిక్ లో 6వ. తరగతి నుండి 9వ. తరగతి విద్యార్థులకు ఉచితంగా ఐఐటి క్లాసులను ప్రారంభిస్తున్నాము . సోమవారం నుండి ఇట్టి ఐఐటి క్లాసులు మన పాఠశాలలో ప్రారంభమవుతున్నాయని అని తెలియజేస్తూ.. విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించారు.

## వైస్ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**టీ మీడియా జులై 10:ధర్మారం:**



మండల కేంద్రానికి చెందిన వైస్ ఎంపీపీ మెడవేణి తిరుపతి తండ్రి అయినా మేడవేణి చిన్నయ్య ఇటీవలరోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం మెడ వేణి తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలో ఉన్నారు.. ఈ అర్హత చాలదా

**టీ మీడియా, జులై 10 ,ఆత్మకూర్:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణం లోని 5 వార్డు ఇందిరానగర్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇల్లు రాకపోవడంతో బిజెపి నాయకులు అక్కడికి చేరుకొని పరిశీలించగా అర్హులై ఉండి చిన్న గుడిసెలు ఉన్నవారికి ఇల్లు రాకపోవడం చాలా బాధాకరం అని, గత 20 సంవత్సరాలు నుంచి చిన్న గుడిసెలో చస్తూ బతుకుతూ జీవనం కొనసాగిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయకపోవటాని ఆత్మకూరు మండల బిజెపి శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నారు. వెంటనే ఇండ్ల మంజూరు శాఖకు సంబంధించిన అధికారులు ఇందిరానగర్ లో పర్యటించి గుడిసెలను సందర్శించి వారికి వెంటనే ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షాన దీనిపై తీవ్రమైన ఉద్యమం చేయటానికి ఆత్మకూరు మండల బిజెపి శాఖ వెనకడుగు వేయదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఉపాధ్యక్షులు దండు రవి, మాజీ మండల అధ్యక్షుడు తమ్మలి విజయ్, ఎస్సీ మోర్చా నాయకులు బోరెల్లి రాము రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ఉపాధ్యక్షుడు జూరాల రాజు, మాజీ ఉపాధ్యక్షుడు నరేందర్ గౌడ్,బోయ నాగేష్ జూరాల నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిధులు లేక అభివృద్ధికి నోచుకోని పాలిటెక్నిక్

- వేలకోట్లు నిధులు ఎటుపాయే
- కళాశాలకు పూర్వవైభవం తేవాలి
- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, జులై 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తినియోజకవర్గం అభివృద్ధికి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే వేలకోట్లు తెస్తినంటివి అఖిలపక్ష ఐక్యవేదిక పాలిటెక్నిక్ కోసం పోరాడి తెచ్చిన 22 కోట్లు తేలేకపోతిరా? పాలిటెక్నిక్ పరిస్థితి బాగోలేదు. విద్యార్థుల మనోగతాన్ని గౌరవించి ఎమ్మెల్యే పాలిటెక్నికల్ కళాశాలకు పూర్వవైభవం తేవాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్. గత నాలుగు సంవత్సరాలుగా రాజా గారి బంగ్లా కోసం పోరాడి అప్పటి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ప్రభుత్వం చే తెప్పించిన జీవో 22 కోట్లు మంజూరు టెండర్ పూర్తయి పనులు అయ్యే క్రమంలో ప్రభుత్వం మారి నూతన ఎమ్మెల్యే జీవో మార్చి 22 కోర్టు తెచ్చి పనులు ప్రారంభిస్తా అన్నారు. కానీ ఇప్పటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. దాంతో విద్యార్థులుకు హాస్టల్ లేక బయట ఉంటున్నారు. వారికి వారం అవుతుంది. దానితో విద్యార్థుల సంఖ్య తగ్గి రాష్ట్రంలో రెండో కాలేజ్ గా ఉన్న వనపర్తి పాలిటెక్ని కళాశాల పరిస్థితి దారుణంగా పడిపోయింది. అలాగే 60 లక్షలు వెచ్చించి బాగుచేసిన హాస్టల్ను బీసీ హాస్టల్ కి ఇవ్వడం కూడా అన్యాయమే. బీసీ హాస్టల్ బిల్డింగ్ కట్టలేరా? కనుక వెంటనే వనపర్తికి తలమానికంగా ఉన్న రాజుగారీ బంగ్లాను రక్షించి పాలిటెక్నికల్ కళాశాలకు పూర్వవైభవం తేవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే వెంటనే రాజా ప్రసాదం కాపాడాలని లేనిచో ప్రజా ఉద్యమం మొదలవుతుందని హెచ్చరిఃచారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి,కురుమూర్తి, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూజలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూలై 10,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని బాచుపల్లి కెఆర్ సి ఆర్ కాలనీ లో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్



- 29 మంది టాలీవుడ్ ప్రముఖులపై ఈడీ కేసు

**టి మీడియా, జులై 10,హైదరాబాద్:**
బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ ఎంటరైంది. విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్ సహా 29 మంది సినీ ప్రముఖులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదుచేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. ఇక సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లలలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత వంటి పేర్లు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లపై ఈడీ కేసు నమోదుచేసింది.
బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే యాంకర్లు విష్ణుప్రియ, రీతు చౌదరి, శ్రీముఖి, శ్యామలను విచారించిన విషయం తెలిసిందే. అదేవిధంగా 19మంది యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి.

### ఈడీ కేసు నమోదుచేసింది వీరిపైనే..

1. రానా దగ్గుబాట2. ప్రకాష్ రాజ్3. విజయ్ దేవరకొండ4. మంచు లక్ష్మి5. ప్రణీత6. నిధి అగర్వాల్7. అనన్య నాగెళ్ల8. సిరి హనుమంతు9. శ్రీముఖి10. వర్షిణి సౌందరరాజన్11. వాసంతి కృష్ణన్12. శోభా శెట్టి13. అమృత చౌదరి14. నయని పావని15. నేహా పఠాన్16. పాండు17. పద్మావతి18. ఇమ్రాన్ ఖాన్19. విష్ణు ప్రియ20. హర్ష సాయి21. బయ్యా సన్నీ యాదవ్22. శ్యామల23. టేస్టీ తేజ24. రీతు చౌదరి25. బండారు శేషాయని సుప్రీత26. బెట్టింగ్ యాప్‌ల నిర్వహణ27. కిరణ్ గౌడ్28. అజయ్, సన్నీ, సుధీర్ (సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లు)29. యూట్యూబ్ చానెల్ 'లోకల్ బాయ్ నాని'




## ఫేక్ పోలీసుల చేతివాటం..

- భారీగా నగలు, నగదు వాహనాలతో..

**టీ మీడియా, జులై 10,ఆదిలాబాద్ :**
నేను ఇచ్చోడ ఎస్సై నర్సిరెడ్డి ని మాట్లాడుతున్నాను.. మీరు గతంలో దొంగ బంగారం కొన్న వివరాలు మా దగ్గర ఉన్నాయి.. మీపై కేసు నమోదు కావద్దంటే అడిగినంత ఫోన్ పే లేదా, గూగుల్ పే చేయండి " అంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లోని వ్యాపారులను బెదిరిస్తూ.. 18 లక్షల రూపాయల వరకు వసూలుకు పాల్పడిన ముఠాను చాక చక్యంగా పట్టుకున్నారు జిల్లా పోలీసులు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు%ా% జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..నల్గొండ జిల్లాకు చెందిన షేక్ ఇర్ఫాన్(24), చింతలచెరువు ప్రశాంత్ (24),బదనాపురి అజయ్ (29),బొప్పం సుధాకర్ (28) అను వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి దొంగ బంగారం పేరిట జ్వెలరి షాపుల యజమానులకు ఇచ్చోడ ఎస్సై పేరిట ఫోన్ లు చేసి బెదిరించి డబ్బులు వసూలు చేస్తూండగా, అనుమానం వచ్చిన ఇద్దరు వ్యాపారులు నిర్ధారణ చేసుకునేందుకు ఇచ్చోడ ఎస్సై అధికారిక ఫోన్ నంబర్ తెలుసుకుని, ఫోన్ చేయడంతో ఈ విషయం జిల్లా పోలీసుల దృష్టికి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో ఐదుగురి పై రెండు కేసులు నమోదు కాగా నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. మరో నిందితుడు వోట్కూరి నరేష్ పరారిలో ఉన్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఎవరైనా పోలీసుల పేరిట బెదిరింపులకు పాల్పడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, డబ్బులు పంపి మోసపోవద్దని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 215/2025, సెక్షన్ 318(4), 308(2), 317 %దీచీూ% కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2025 జూన్ 27న ఇచ్చోడ ఎస్ఐ వి. పురుషోత్తం కు కొండొజు నరసింహచారి (రంగారెడ్డి నివాసి) అనే వ్యక్తి ఫోన్ చేసి, తన సోదరుడు చేపురి సతీష్ కుమార్‌కు 6301395160 నంబర్ నుండి కాల్ వచ్చిందని, అవతలి వ్యక్తి తాను ఇచ్చోడ పీఎస్ ఎస్ఐ నర్సిరెడ్డిని అని పరిచయం చేసుకుని, నాలుగు ఏళ్ల క్రితం 11 గ్రాముల దొంగ బంగారం కొన్నారని, కేసు కాకుండా ఉండాలంటే ఫోన్‌పే/గూగుల్ పే ద్వారా డబ్బులు పంపాలని చెప్పారని ఫిర్యాదు చేశారు. అనుమానం వచ్చి, ఎస్ఐ ఇచ్చోడ గారి అధికారిక నంబర్‌కు ఫోన్ చేయగా, అది నకిలీ పోలీసు అని తెలిసింది. వెంటనే ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 208/2025, సెక్షన్ 308(2) కింద కేసు నమోదు చేశారు.

## ఆ పోస్టు మాకు వద్దే వద్దు

### 21 జిల్లాలకు ఇప్పటికీ లేని శాశ్వత డీఈవోలు




**టి మీడియా, జులై 10, హైదరాబాద్ బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లాకు జడ్పీ సీఈవో ఇన్?ఛార్జి డీఈవోగా బాధ్యతలు చేపట్టగా, ములుగు జిల్లా ఇన్?ఛార్జి డీఈవోగా ఇంటర్? విద్యాశాఖ అధికారి, ఆదిలాబాద్? ఇన్?ఛార్జి డీఈవోగా వయోజన విద్యాశాఖ అధికారి వ్యవహరిస్తున్నారు. అదేంటి? ఇతర శాఖలకు చెందిన అధికారులు డీఈవోలుగా ఉండటం ఏంటని అనుకుంటున్నారు కదూ! ఒకప్పుడు డీఈవో పోస్టుపై పాఠశాల విద్యాశాఖ అధికారులు అమితాసక్తి చూపించేవారు. కానీ గత కొన్నేళ్లుగా ఆ బాధ్యతలు స్వీకరించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం గత్యంతరం లేక మూడు జిల్లాల ఇన్?ఛార్జి డీఈవోలుగా ఇతర శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించాల్సి వచ్చింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటుతున్నా, ఇప్పటి వరకూ రెగ్యులర్? డీఈవోలను ప్రభుత్వం నియమించలేదు. ప్రస్తుతం మూడు జిల్లాలకు మాత్రమే రెగ్యులర్? డీఈవోలు పని చేస్తున్నారు. రాష్ట్రంలోని 10 జిల్లాలను 2016లో 33 జిల్లాలుగా విభజించగా, రెండు ఏజెన్సీ ప్రాంతాల్లోని డీఈవో పోస్టులు కలిపి 12 మాత్రమే ఉన్నాయి. ఇంకా మరో 21 పోస్టులు కావాలి. ఇతర శాఖలకు జిల్లా పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అదే సమయంలో డీఈవో పోస్టులపై నిర్లక్ష్యం వహించింది. పాఠశాల విద్యాశాఖలో అసిస్టెంట్? డైరెక్టర్లు గా పని చేస్తున్న వారిని, డైట్? కళాశాలల ప్రిన్సిపళ్లు, లెక్చరర్లను ఇన్?ఛార్జి డీఈవోలుగా నియమిస్తూ వచ్చింది. పాఠశాల విద్యాశాఖ నిబంధనల ప్రకారం డీఈవోలుగా పని చేయాలంటే బీఈడీ తప్పనిసరై ఉండాలి.

### ఆ నలుగురికి విద్యార్హత లేదు

ప్రస్తుతం పని చేస్తున్న వారిలో నలుగురికి ఆ విద్యార్హతనే లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో డీఈవోగా ఎవరో ఒకరు ఉంటే కొంత నయమన్న భావనతో విద్యాశాఖ ఉన్నట్లు సమాచారం. అయితే పలు జిల్లాల్లో కలెక్టర్ల పెత్తనం శ్రుతిమించుతోందని, ఇతర శాఖలకు సంబంధించిన సమీక్షా సమావేశాలకూ హాజరు కావాలని ఆదేశిస్తున్నారని, దీంతో తమ శాఖకు సంబంధించిన పనులను కూడా చేసుకోలేకపోతున్నామని ఇన్?ఛార్జి డీఈవోలు చెబుతున్నారు. అలాగే ఆదివారాల్లోనూ సమావేశాలు పెడుతున్నారని వాపోతున్నారు. అందుకే ఇన్?ఛార్జి డీఈవోలుగా పని చేసేందుకు అసిస్టెంట్? డైరెక్టర్లు ముందుకు రావడం లేదని విద్యాశాఖ వర్గాలు చెబుతూ ఉన్నాయి.

### ఇదీ పరిస్థితి


ప్రస్తుతం మంచిర్యాల, హైదరాబాద్?, సంగారెడ్డిలకు మాత్రమే రెగ్యులర్? డీఈవోలు ఉన్నారు. మిగిలిన వారంతా డిప్యూటీ ఈవోలు, అసిస్టెంట్? డైరెక్టర్లు, డైట్? లెక్చరర్లు ఇన్?ఛార్జి డీఈవోలుగా పని చేస్తున్నారు. కనీసం 21 పోస్టులు మంజూరు చేస్తే, ప్రస్తుతం ఇన్?ఛార్జులుగా పని చేస్తున్న డిప్యూటీ ఈవోలు, డైట్? సీనియర్? లెక్చరర్లు తదితరుల్లో ఏడెనిమిది మంది పదోన్నతుల ద్వారా రెగ్యులర్? డీఈవోలుగా మారేవారు. అసలే ఇన్?ఛార్జులు కాగా, వారికే ఇతర జిల్లాల బాధ్యతలూ అప్పగిస్తున్నారు. ఉదాహరణకు గద్వాల డీఈవోకు నాగర్?కర్నూల్? బాధ్యతలు అప్పగించారు. అలాగే మంచిర్యాల రెగ్యులర్? డీఈవోకు ఆసిఫాబాద్? బాధ్యతలను అప్పగించారు. ఒక జిల్లాలో పని చేస్తూ మరో జిల్లాకు సైతం ఇన్?ఛార్జిగా వ్యవహరించేందుకు కొందరు ముందుకు రావడం లేదు. ఇటీవల ఒక జిల్లా ఇన్?ఛార్జి డీఈవోకు మరో జిల్లా బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన ఆ బాధ్యతలు స్వీకరించడానికి నిరాకరించారు. దీంతో ఇంటర్? జిల్లా విద్యాశాఖాధికారిని ఇన్?ఛార్జిగా నియమించారు.

# ఉపాధ్యాయుడిగా సీఎం చంద్రబాబు

- పిల్లలకు పాఠాలు బోధన
- పేరెంట్స్, టీచర్ల మెగా సమావేశం

**టీ మీడియా, జులై 10,శ్రీసత్యసాయి :** చదువును ఆచరణలో పెడితేనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచనలిచ్చారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్? ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమం: శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్? హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న చంద్రబాబుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన సీఎం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. విద్యార్థుల చదువుతున్న తీరుపై ఆరా తీశారు. పిల్లల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు.

### ఉపాధ్యాయుడిగా మారిన సీఎం



అనంతరం పాఠశాలలో ఒక్కొక్క తరగతి గదిని పరిశీలించిన సీఎం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. డిజిటల్ తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించారు. 8వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సమయంలో మంత్రి లోకేశ్? పిల్లలతో కలిసి కూర్చొని శ్రద్ధగా పాఠం విన్నారు. విద్యార్థులకు పాఠం బోధించిన అనంతరం సీఎం చంద్రబాబు పిల్లలను ప్రశ్నలు అడిగారు. వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పిల్లల సందేహాలను నివృత్తి చేశారు. భవిష్యత్తులు ఎలా ఎదగాలనుకుంటున్నారనే విషయాన్ని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. జీవితాలు బాగు పరుచుకునేందుకు బాగా చదువుకోవాలని సీఎం వారికి సూచించారు. విద్యార్థులతో కలిసి ఫొటోలు దిగిన సీఎం వారు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. మరింతగా ఉన్నతంగా ఎదగాలని ప్రోత్సహించారు.

### దీనికోసం 1998లోనే అనుకున్న

పాఠశాలలు పవిత్ర దేవాలయాలని పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నట్లు చెప్పారు. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదన్న సీఎం అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చామన్నారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదన్న ముఖ్యమంత్రి ఉపాధ్యాయులు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

### తమలాంటి వారికి ఎంతో మేలు

కూటమి ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనంతో ఎంతో మంది జీవితాలు మారుతున్నాయని విద్యార్థులు అన్నారు. కొత్తచెరువు జడ్పీ పాఠశాల పీటీఎంలో పాల్గొన్న విద్యార్థులు తాము చూసిన అనుభవాలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం వల్ల తమలాంటి పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.